## క్లుప్తంగా

### నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

**కుందుర్పి:** మండలంలోని శ్రీమజ్జనపల్లిలో ఆదివారం ఉదయం 6.30 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ గోవిందమ్మ, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి శనివారం తెలిపారు, అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

**గుమ్మఘట్ట:** మండలంలోని 75వీరాపురం గ్రామంలో ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు శనివారం తెలిపారు. అధికారులు , ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

### నేడు మెగా వైద్య శిబిరం

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించే ఉచిత కంటి, గుండె మెగా వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, బ్రాహ్మణి సోషల్ వెల్ఫేర్, రూరల్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కర్నూలు శాంతిరామ్ మెడికల్ కళాశాల సహకారంతో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ శిబిరం నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలోని పేదలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చికిత్స అనంతరం అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయనున్నట్లు ఆయన తెలిపారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్‌పర్సన్ సుశీలమ్మ

**వజ్రకరూరు:** నిత్యం ప్రజలకు అందుబాటులో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. శనివారం తిరుపతిలోని మంత్రి నివాసంలో ఉరవకొండ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ సుశీలమ్మ, వెంకటాంపల్లి సర్పంచు భూమా కమలమ్మ తదితరులు ఆయనను కలిశారు.

### నేడు అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

**రాయదుర్గంటౌన్:** రాయదుర్గం పట్టణంలోని భంభంస్వామి లేఅవుట్‌లో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ సేవలను ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, జిల్లా వైద్యాధికారులు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరు కావాలన్నారు.

### రథసప్తమి వేడుకలకు ఆహ్వానం

**ఉరవకొండ రూరల్:** మండలంలోని బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో ఈ నెల 28న నిర్వహించనున్న రథసప్తమి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డికి ఆలయ ఈఓ, గ్రామస్తులు, అర్చకులు శనివారం ఆహ్వానపత్రం అందించారు. ఈఓ అంగదాల కృష్ణయ్య, వైస్ ఎంపీపీ నరసింహులు, నాయకులు ధనుంజయ, ఆంజనేయులు, ఉపసర్పంచ్ చిన్న ఎర్రిస్వామి, రామాంజినేయులు, బాషా, మాబు, సిద్దరామన్న తదితరులు ఆయన ఇంటికి వెళ్లి వేడుకలకు హాజరు కావాలని కోరారు.

### రోడ్డు నిబంధనలు పాటించాలి

**రాయదుర్గంటౌన్:** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్‌రెడ్డి సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు, ఇతర వాహన డ్రైవర్లకు వాహన తనిఖీ అధికారులు, సిబ్బంది కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంవీఐ మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

### సత్ప్రవర్తనతో మెలగాలి



సబ్‌జైలులో ఖైదీలతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సుభాన్

**కళ్యాణదుర్గం:** ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జి సుభాన్ సూచించారు. స్థానిక సబ్ జైలును శనివారం జడ్జి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్య పరిస్థితి, జైలులో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అంతకు ముందు జైలు సూపరిండెంట్ ధనుంజయ నాయుడుతో జైలులో సౌకర్యాలు, వసతులపై ఆరా తీశారు. ఖైదీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సత్ప్రవర్తనతో మెలిగేలా వాతావరణం కల్పించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు సంపత్‌కుమార్, సంజీవప్ప, పట్టాభి, రామాంజనేయులు, బాలాజీ, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే జగనన్న లక్ష్యం



**కుందుర్పి:** శీగలపల్లిలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



**బొమ్మనహాళ్:** చంద్రగిరిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



**బెళుగుప్ప:** లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- 'గడప గడప'లో అపూర్వ ఆదరణ

**కుందుర్పి:** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం మండలంలోని నాగేపల్లి, కొల్లారట్టి, శీగలపల్లి గ్రామాల్లో సర్పంచ్ గోవిందమ్మ మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డితో కలసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరు, గ్రామాల్లో ప్రస్తుత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ అన్నివర్గాలకూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతం కృషి చేస్తోందన్నారు.విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో సీఎం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్నను మరోసారి సీఎం చేసుకొనేందుకు మనమందరం సమన్వయంతో పనిచేద్దామన్నారు. నాగేపల్లిలో ఇళ్లకు అనుకూలంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, నాగేపల్లి–శ్రీమజ్జనపల్లి రోడ్డును పూర్తి చేయాలని, కొల్లారట్టిలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని మంత్రికి ఆయా గ్రామాల ప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి, వక్కళిగ డైరెక్టర్లు పాలాక్షి, సుజాతమ్మ, ఎంపీపీ కమలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపీటీసీలు ఈరన్న, కెంచమ్మ, నాగరాజు, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, వార్డు మెంబర్లు ఉమాదేవి, ప్రభాకర్, జయమ్మ, మహేష్, నాయకులు గొల్ల నాగరాజు, సోము, శివన్న, మల్లి, నరసింహార్తి, నగేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అన్నీ చేస్తున్నాం..ఆశీర్వదించండి**

**బొమ్మనహాళ్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కోరారు. శనివారం మండలంలోని సిద్దరాంపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. విప్ ప్రతి ఇంటికీ వెళ్లి అవ్వా పింఛన్ అందిందా ? అక్కా చేయూత అందిందా ? ఆసరా మంజూరైందా ? అంటూ అడిగి తెలుసుకున్నారు. విప్ మాట్లాడుతూ మూడున్నరేళ్లలో మేనిఫెస్టోలోని హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఘనత మన సీఎం జగనన్నకే దక్కిందన్నారు. అవినీతికి తావులేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మం వద్దకే వస్తున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొందరకు నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు మాత్రమే లబ్ధి పొందారన్నారు. తనకు ఓటేసిన వారికి మాత్రమే పథకాలు అందిస్తామని అప్పట్లో చంద్రబాబు చెబితే, ఇప్పుడు పార్టీలు, కులమతాలకు అతీతంగా పేదలందరికీ ముఖ్యమంత్రి జగనన్న లబ్ధి చేకూరుస్తున్నారని విప్ వివరించారు. పేదల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తున్న వలంటీర్లపై టీడీపీ నేతలు, పచ్చ మీడియాతో కలిసి విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వాస్తవాలను వక్రీకరిస్తూ క్షుద్ర రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్ష నేతలకు 2024 ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్‌లు ఆంజనేయులు, పరమేశ్వర, యోగేశ్వరరెడ్డి, తిప్పేస్వామి, ముక్కన్న, వీరన్నగౌడ్, గాదిలింగ, కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, కృష్ణ, ఎంపీటీసీ వెంకటేశులు, నాయకులు పయ్యావుల సత్యన్న, జయరామ్‌రెడ్డి, తిరుమలరెడ్డి, అశోక్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, యువరాజ్‌స్వామి, నాయుడు పాల్గొన్నారు.

## ఇంటింటా సంక్షేమ కాంతులు

**బెళుగుప్ప:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హులైన పేదల గడపల వద్దకే సంక్షేమ కాంతులు నింపిందని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని బెళుగుప్ప–1 సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ బెళుగుప్ప అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రూ.24.64 కోట్ల నిధులను ఖర్చు చేశామన్నారు. అంతకుముందు ఆర్డీటీ కాలనీలోని మహిళలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యేతో కలసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కమ్మ సోదరులపై ఎలాంటి వివక్ష లేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలనను ఓర్వలేక టీడీపీ ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని కమ్మ సోదరులపై కుల వివక్ష అంటూ చేస్తున్న రాజకీయాలన నమ్మవద్దన్నారు. ప్రభుత్వం పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హుల గడప వద్దకే వచ్చి అందిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, వైస్ ఎంపీపీ పుష్పావతి, సర్పంచ్‌లు సాలిబాయి, రమేష్, ఎండీ పెద్దన్న, రామిరెడ్డి, పురుషోత్తం, ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీలు శకుంతలబాయి, ఈశ్వర్, ప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, పూల ప్రసాద్, తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎంపీడీఓ యాదవేంద్ర పాల్గొన్నారు.

### పేదలకు కొండంత అండ



పేదలకు కొండంత అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబడుతున్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారు. ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా నా ఖాతాలోనే సంక్షేమ పథకాల డబ్బులు వేశారు. పేదలను ఆదుకుంటున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావాలి. ఈ మూడేళ్లలో నాకు వైఎస్సార్ రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, అమ్మ ఒడి, వైఎస్సార్ పింఛన్ కానుకకు సంబంధించి రూ. 2.50 లక్షల లబ్ధి చేకూరింది.

– ఉప్పర అంబమ్మ, సిద్దరాంపురం, బొమ్మనహాళ్

### రూ.3.6 లక్షల లబ్ధి చేకూరింది



మా కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాల ద్వారా రూ.3,64,234 లబ్ధి చేకూరింది. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, వసతి దీవెన తదితర పథకాలు మాకు వర్తించాయి. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడంతో.. సొంతింట్లో సంతోషంగా ఉన్నాం.

– జయలక్ష్మి, బెళుగుప్ప

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు భరోసా



బెళుగుప్పలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

**బెళుగుప్ప:** ప్రభుత్వం అందించే సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా కలుగుతోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మికి రూ.35,000, నరసాపురం గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన శకుంతలయాదవ్‌కు రూ.45000, నక్కలపల్లికి చెందిన శ్యామలమ్మకు రూ.70,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి మాజీ ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నరసాపురం ఎంపీటీసీ సురేష్, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, ఎంపీపీ పెద్దన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప, ఆవులెన్న సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, ఎర్రగుడి సర్పంచ్ ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, బాబురెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతలింగేశ్వరస్వామి పల్లకీ మహోత్సవం



బ్రహ్మసముద్రం: పూజలు నిర్వహిస్తున్న నాల్వడీ శాంతలింగేశ్వర స్వామి



మంత్రితో మాట్లాడుతున్న నాల్వాడీ శాంత లింగేశ్వర స్వామి

**బ్రహ్మసముద్రం:** మండలంలోని ముప్పలకుంట గ్రామంలో ముమ్మడి శాంతలింగేశ్వర స్వామి తపోక్షేత్ర వార్షికోత్సవం సందర్భంగా పల్లకీ మహోత్సవం కేదార్‌నాథ్ ఆలయ ఆస్థాన స్వామి నాల్వడీ శాంత లింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అనుసరించాలని, ఆధ్యాత్మక చింతనతోనే మనిషి జీవితానికి సార్థకత లబిస్తుందని భక్తులకు ఉపదేశించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**స్వామి ఆశీస్సులు పొందిన మంత్రి**

**కళ్యాణదుర్గం:** మంత్రి ఉషశ్రీచరణ్ కేదార్ నాథ్ ఆలయం ఆస్థాన స్వామిజీ నాల్వాడీ శాంతి లింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు. మంత్రి ఆహ్వానం మేరకు శనివారం స్వామిజీ కళ్యాణదుర్గంలోని మంత్రి ఇంటికి వచ్చారు. అనంతరం మంత్రితో కలసి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు.

**పెన్నహోబిలంలో పల్లకీ సేవ**

**ఉరవకొండ రూరల్:** మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ఆధ్వర్యంలో శనివారం పల్లకీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి, మేళతాళాలతో ఆలయం చుట్టూ ఊరేగించారు.

### ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**రాయదుర్గంటౌన్/కళ్యాణదుర్గం/కూడేరు:** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డీఈ చంద్రశేఖర్ సూచించారు. రాయదుర్గం పట్టణంలోని అడిగుప్ప జగనన్న లేఅవుట్‌లో శనివారం హౌసింగ్ డే నిర్వహించారు. ఇంటి నిర్మాణాల వేగవంతం, బిలుల్ల మంజూరు తదితర విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. హౌసింగ్ ఏఈ జయచంద్ర, మున్సిపల్ ఏఈ గోపీనాథ్ పాల్గొన్నారు. అలాగే కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి జగనన్న లే అవుట్‌ను హౌసింగ్ ఎస్‌ఈ నాగభూషణం తనిఖీ చేశారు. హౌసింగ్ డీఈఈ శైలజ, ఏఈ రామ్మోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ పృథ్వీసాగర్, రాజేశ్వరి, వార్డు అనిమిటీస్ ఫర్వీన్, సిబ్బంది పాల్గొన్నారు. కూడేరు మండలం అరవకూరు జగనన్న లేఅవుట్‌లో హౌసింగ్ డీఈ హనుమప్ప, ఎంపీడీఓ ముస్తఫా కమల్‌బాషా, ఏఈ శేఖర్ పర్యటించి నిర్మాణాలను పరిశీలించారు.

## సంక్షిప్త సమాచారం

### ఇంటి వద్దకే వైద్య సేవలు

**బొమ్మనహాళ్:** ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టిందని వైద్యాధికారిణి గీతాభార్గవి అన్నారు. శనివారం మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనవరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మంచానికే పరిమితమైన రోగులకు వైద్య సేవలందించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఉపాధి పనుల పరిశీలన**

**శెట్టూరు:** మండలంలోని మాకోడికి గ్రామంలో ఉపాధి పనులను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగావతి, ఏపీఓ రమేష్ పరిశీలించారు. ఉపాధి కల్పన, వలసల నివారణ, నీటి సంరక్షణ లక్ష్యాలుగా ఉన్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు సూచించారు.

**వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటా**

**బెళుగుప్ప:** రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టరుగా మరో రెండేళ్ల పదవీకాలాన్ని పొడిగించి, మరింతకాలం ప్రజా సేవచేసే అవకాశాన్ని కల్పించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ దుద్దేకుంట రామాంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల నాయకులు ఆయనను సన్మానించి స్వీట్ తినిపించారు.

**పప్పుశనగ పంట కోత ప్రయోగం**

**కూడేరు:** మండలంలోని గొటుకూరులో పప్పుశనగ పంటలో శనివారం వ్యవసాయ, గణాంకాధికారులు పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. తొలి ప్రయోగంలో 1.840 కిలోలు, రెండవ ప్రయోగంలో 2.200 కిలోల దిగుబడి వచ్చినట్లు ఏఓ నవత , ఏఎస్‌ఓ ఆశా తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ, వీహెచ్‌ఏ, వలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

**వివాహిత ఆత్మహత్య**

**కణేకల్లు:** మండల కేంద్రంలోని మత్స్యకార్మికుల కాలనీలో నివాసముంటున్న వివాహిత ఫరీదా (24) శనివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఐరన్ దూలానికి ఉరేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించేసరికి మృతిచెందింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆమె ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు పేర్కొంటున్నారు.

### కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**కళ్యాణదుర్గం రూరల్:** కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ ఎస్టీఓ బాషా అన్నారు. మండలంలోని ఓబుళాపురం గ్రామంలో శనివారం సస్యమిత్ర గూపు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఎస్టీఓ మాట్లాడుతూ మహిళలు కేవలం వంటింటికే పరిమితం అనే విషయానికి స్వస్తి పలకాలన్నారు.ప్రభుత్వాలు కూడా సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తునాయని గుర్తు చేశారు.

**కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉపాధి అవకాశాలు**

**కళ్యాణదుర్గం:** కంప్యూటర్ పరిజ్ఞానంతో యువతకు అపార ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి తెలిపారు. స్థానిక కళాశాలలో శనివారం బెంగుళూరుకు చెందిన టాప్‌టెక్ కంప్యూటర్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు మదన్ మోహన్, వినయ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో వచ్చే జాబ్ డ్రైవ్ రిక్రూట్మెంట్‌ల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ కంప్యూటర్ ల్యాంగ్వేజ్‌పై పట్టు సాధించాలన్నారు. అలాగే రసాయన శాస్త్ర ప్రయోగశాలలో నిర్వహించిన సమావేశంలో ఫార్మ సూటికల్ కంపెనీలో ఉపాధి అవకాశాలపై ప్రయోగశాల నిపుణుడు రవి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కౌలు రైతు ఆత్మహత్య**

**కణేకల్లు:** అప్పుల బాధ భరించలేక కౌలు రైతు గోవిందరాజులు (47 ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. కణేకల్లులోని దిగువవీధికి చెందిన గోవిందరాజులు నాలుగేళ్ల నుంచి 28 ఎకరాల మాగాణిని కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేస్తున్నాడు. భార్య చిట్టెమ్మ స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వహిస్తోంది. గోవిందరాజులు పంట సాగు కోసం రూ.8 లక్షల వరకూ అప్పు చేశాడు. దిగుబడులు సరిగా రాక చేసిన అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచక శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. కుటుంబసభ్యులు గమనించి వెంటనే ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతగు మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**కళ్యాణదుర్గం రూరల్:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్, సీడీపీఓ లక్ష్మీప్రసన్న సూచించారు. మండలంలోని చాపిరి గ్రామ సచివాలయాన్ని శనివారం ఆమె సందర్శించారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ల హాజరు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

**రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు**

**కూడేరు:** మండల కేంద్రంలోని వైఎస్ విగ్రహం వద్ద అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై శనివారం రాత్రి 9 గంటలకు జరిగిన ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కూడేరుకు చెందిన ఎర్రిస్వామి రోడ్డు దాటుతుండగా రవికృప రైస్ మిల్‌లో పని చేస్తున్న అనూప్,మాధర్ ద్విచక్ర వాహనంలో ఆర్టీసీ బస్టాండ్ వైపు వెళుతూ అదుపు తప్పి ఢీకొట్టారు. ఘటనలో ముగ్గురూ గాయపడ్డారు. క్షతగాత్రులను 108లో అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు.

**బైకు, కారు ఢీ.. ఇద్దరికి గాయాలు**

**కళ్యాణదుర్గం:** మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి వద్ద శనివారం రాత్రి బైకు, కారు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో హులికల్లు గ్రామానికి చెందిన సుమిత్ర, సుధాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సుధాకర్, అన్నకూతురు సుమిత్ర, భారతి కళ్యాణదుర్గం నుంచి స్వగ్రామం హులికల్లుకు ద్విచక్రవాహనంలో బయలుదేరారు. ఇదే సమయంలో కళ్యాణదుర్గం వైపు నుంచి రాయదుర్గం వైపు వెళ్తున్న కారు బైకును ఢీ కొంది. ఘటనలో సుమిత్ర, సుధాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే కారు ఆపకుండా వెళ్లిపోయాడు. క్షతగాత్రులను కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**మిర్చి లారీల పట్టివేత**

**కళ్యాణదుర్గం:** పట్టణ సమీపంలోని బైపాస్‌లో అనుమతి లేకుండా అధిక లోడుతో వెళ్తున్న రెండు ఎండు మిర్చి లారీలను సేల్స్ ట్యాక్స్ అధికారులు శనివారం పట్టుకున్నారు. పట్టుబడిన లారీలను స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఉంచారు. అయితే దీనిపై అటు పోలీసులు కానీ, ఇటు రెవెన్యూ అధికారులకు ఎలాంటి సమాచారం లేదు. ఈ లారీలు ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్తున్నాయి..? ఎవరు పట్టుకున్నారు..? ఎంత అపరాధ రుసుం వేశారన్న వివరాలు బయటికి రాలేదు.

### తాగునీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

**ఉరవకొండ:** పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్సీ తాగునీటి సమస్య పరిష్కరించే దిశగా సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అంజుమన్ సఫ్రీన్, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, కూడేరు, బెళుగుప్ప మండలాల జేఈలు ఫామీదా, ద్రాక్షాయణి, ధనంజయ, ఫాతీమా, హర్షవర్ధన్, ఏఓ జయరాములు హాజరయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చేసే దిశగా అధికారులు సిద్ధం కావాలన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న వార్డుల్లో అదనంగా ఆరు ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. నియోజకవర్గానికి ఇప్పటికే జీఓ నెం 56 ద్వారా రూ.16.25 కోట్లు మంజూరు అయిందన్నారు. తాజాగా 918 జీఓ ప్రకారం 135 పనులకు రూ.65.94కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ కు 16.34 కోట్లతో పైప్‌లైన్ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రభుత్వం ఉరవకొండ పట్టణానికి 3 వేల కొళాయిలుతో పాటు 90 కేఎల్‌ఎం ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు, 400 కేఎల్ సంప్ కూడా మంజూరు చేసిందన్నారు.

### టౌన్ బ్యాంకు ఎన్నికలకు నామినేషన్ల దాఖలు



అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి బాలగంగాధర్

**ఉరవకొండ:** స్థానిక పాత గాంధీబజారు వద్ద ఉన్న ఉరవకొండ కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలకవర్గ సభ్యుల ఎన్నికలకు శనివారం నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టారు. జిల్లా కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి బాలగంగాధర్, జిల్లా కోఆపరేటివ్ సబ్ డివిజనల్ అధికారి రవికుమార్, బ్యాంకు సీఈఓ కరణం వేదమూర్తి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ నామినేషన్లు స్వీకరించారు. 11 డైరెక్టర్‌ల స్థానాలకు 21 మంది నామినేషన్లు వేశారు. అర్బన్ సీఐ హరినాథ్, ఎస్‌ఐ వెంకటస్వామి, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా 23న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ఎన్నికల అధికారి తెలిపారు.

### ఆర్‌బీకేల ద్వారా కందుల కొనుగోలు

**కూడేరు:** కంది రైతులు దళారులు, వ్యాపారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కందుల కొనుగోలుకు చర్యలు చేపడుతోందని ఏఓ నవత అన్నారు. శనివారం ఆమె తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం క్వింటాల్ కందికి మద్దతు ధర రూ.6,600 గా నిర్ణయించిందన్నారు. త్వరలోనే కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడుతోందన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.